# కర్నూలు । నంద్యాల వార్త

13 జనవరి , 2024 శనివారం పేజీలు 4


## తెదేపాతోనే.. రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!



**హొళగుంద,జనవరి 12,ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న వారిని శుక్రవారం కోట్ల సుజాతమ్మ శాలువా,కండువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా అంటే ప్రభుత్వం చేసే అన్యాయాన్ని మరియు అరాచకాలను ఎప్పటికప్పుడు పబ్లిక్‌కు మరియు ప్రజలకు తెలిసేలా చేస్తున్నందుకు మరియు ప్రభుత్వం వచ్చాక ఏమి చేయబోతున్నారు అనే విషయాలను సోషల్ మీడియా ద్వారా పబ్లిక్‌కి తెలిసేలా చేస్తున్నందున వారి పనితనాన్ని గుర్తించి టిడిపి పార్టీ నుండి పార్టీ సింబల్‌తో కూడిన జెండాను, శాలువాలతో సన్మానించినట్లు తెలిపారు. మొదటి ర్యాంకు యువ నాయకుడు ఎం మోహిన్,రెండో ర్యాంకు ఐటిడిపి హొళగుంద మండల అధ్యక్షుడు బి నాగేంద్ర,3వ ర్యాంకు హెచ్ మల్లయ్య, వీరేంద్ర,మల్లికార్జునలు వున్నారన్నారు. అలాగే మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామానికి చెందిన నబీరసూల్ ఆధ్వర్యంలో యువకులు కాసీంవలి,చాంద్ భాషాలు టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య,సీతయ్య,తిక్కస్వామి,సిద్దు తదితరులున్నారు.

## శ్రీశైలం ప్రారంభమైన.. సంక్రాతి బ్రహ్మోత్సవ సంబరాలు..!



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి12,ప్రభాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకోని పంచాహ్నిక దీక్షతో సంక్రాంతి బ్రహ్మోత్సవా సంబరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. లోక కల్యాణం కోసం నిర్వహించబడుతున్న ఈ బ్రహ్మోత్సవాలు ఏడు రోజులపాటు ఈ బ్రహ్మోత్సవాలు జరిగి 18 వ తేదితో ముగియనున్నాయి. శుక్రవారంనాడు ఉదయం 8.30 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో ఉత్సవ కార్యక్రమాలు ఆగమ శాస్త్రనుసారం జరిపించబడ్డాయి. జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామివారికి విశేష అర్చనలు, మహాశక్తి స్వరూపిణి అయిన శ్రీభ్రమ రాంబాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు,నవగ్రహ మండపా రాదనలు, కలశార్చనలు, జపాలు, పారాయణలు నిర్వహించబడ్డాయి.బ్రహ్మోత్సవ ప్రారంభ సూచకంగా ఆలయ ఈఓ డి.పెద్దిరాజు దంపతులు, అదికారులు, ఆలయ అర్చకులు మరియు వేదపండింతులు సంప్రదాయబద్దంగా యాగశాల ప్రవేశం చేసారు.కాగా శివసంకల్పం,గణపతి పూజ, చండీశ్వరపూజ, కంకణపూజ- కంకణధారణ, ఋత్విగ్వరణం,అఖండదీపస్థాపన,అంకురార్పణ,ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ బ్రహ్మోత్సవాలలో సకల దేవతలు క్షేత్రములోనే ఉంటూ ఉత్సవాలను తిలకిస్తారని ఆగమశాస్త్రాలు పేర్కొంటున్నాయి.



## వివేకానందుని జీవితం ఆదర్శప్రాయం

**స్వామి వివేకానందుని జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పేర్కొన్నారు. శుక్రవారం రాజ్ విహార్ సెంటర్ లో జాతీయ యువజన దినోత్సవం మరియు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**




**కర్నూలు, జనవరి 12, ప్రభాతవార్త :**
జనవరి 12 వ తేదీన స్వామి వివేకానంద జయంతిని జరుపుకుంటామని అన్నారు.ఇదే రోజున వివేకానందునికి యువతతో లోతైన అనుబంధం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు వివేకానంద ఎన్నో విజయ రహస్యాలను అందరితోనూ పంచుకున్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుంటారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న దేశం మనదే అని దేశాభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని, వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి యువత పాటుపడాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. యువత అందరూ స్వామి వివేకానందుని మార్గంలో పయనించి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను అనుసరించిన వారి యొక్క వ్యక్తిత్వం ఖచ్చితంగా మారుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వివేకానందుడు యువతకు ప్రేరణనిచ్చే సూక్తులు, స్ఫూర్తివంతమైన సందేశాలను జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సిఈఓ పివి రమణ, రిటైర్డ్ డాక్టర్ మోక్షేశ్వరుడు, నగరంలోని వివిధ విద్యాసంస్థల అధినేతలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి



**మంత్రాలయం,జనవరి 12,ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కేంద్ర బొగ్గుఘనుల శాఖమంత్రి ప్రహ్లాద్‌జోషి శుక్రవారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి డిఎస్‌పి సీతారామయ్య,శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

## కర్నూలులో మాజీ సీజేఐ ఎన్‌వి.రమణ



**కర్నూలు, జనవరి 12, ప్రభాతవార్త :**
విశ్రాంత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ శుక్రవారం కర్నూలుకు వచ్చారు . ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ మాంధాత సీతారామమూర్తి మరియు కమిషన్ సభ్యులు డాక్టర్ గోచిపాత శ్రీనివాసరావు భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హిట్లర్‌ను తలపిస్తున్న జగన్ పాలన..!

**- కొలిమిగుండ్లలో పలువురు టీడీపీలో చేరిక**
**- వైసీపీ పతనానికి రోజులు దగ్గర పడ్డాయి**
**: మాజీ ఎమ్మెల్యే బీసీ**

**కొలిమిగుండ్ల,జనవరి12,ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన నియంత హిట్లర్ పాలనను తలపిస్తుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు.శుక్రవారం కొలిమిగుండ్ల మండల కేంద్రంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వ పాలన వైఫల్యాలను వివరిస్తూ టీడీపీ సూపర్‌సిక్స్ పథకాల పై ప్రచారం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన రాజ్యాంగం పై ఏమాత్రం గౌరవం లేకుండా ఉందని అన్ని వ్యవస్థలను నాశనం చేసి ఓ సైకోలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.హిట్లర్ లాంటి నియంతలే పతనమయ్యారని వైసీపీ ప్రభుత్వ పతనానికి కూడా రోజులు దగ్గరపడ్డాయని మాజీ ఎమ్మెల్యే ఘాటు విమర్శలు చేశారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి,నంద్యాల నారాయణరెడ్డి, వీఆర్ లక్ష్మిరెడ్డి,బెలుం పోతిరెడ్డి రాఘవరెడ్డి,గ్రామ టీడీపీ నాయకులు అందె రాము,వెంకటేష్,భాస్కరరెడ్డి,కోటపాడు శివరామిరెడ్డి,గోపాల్,బెలుం ఉసేనయ్య,ఉలవల ప్రసాద్,బొట్టు స్వామి,వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




**పలువురు టీడీపీలో చేరిక :** కొలిమిగుండ్ల మండల కేంద్రానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.గ్రామానికి చెందిన 5వ వార్డు మెంబర్ రాజినేని రాముతోపాటు పలువురు యాదవ సంఘం కార్యకర్తలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు.వీరికి మాజీ ఎమ్మెల్యే బీసీ పార్టీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు.సుమారు 80 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయని పార్టీలో చేరిన వారందరికి సముచితస్థానం కల్పించి న్యాయం చేస్తామన్నారు.

## ఆళ్లగడ్డకు పోకుండా.. ఆపే శక్తి..ఎవరికీ లేదు..!

**: అదిష్టానం పెద్దల కోరిక మేరకు.. నాడు సభకు వెళ్లలేదు**
**: పార్టి ఆదేశిస్తే ఎక్కడినుండైన పోటీ చేస్తా**
**: ఆళ్లగడ్డలో అయితే బారీ మెజార్టితో విజయంసాదిస్తా**
**: ఇండియా పాకిస్థాన్ లాగా పోల్చిన శిల్పా బహిరంగ క్షమాపన చెప్పాలి**
**: అఖిలప్రియకు తప్ప భూమా కుటుంబములో ఎవరికైన మద్దతిస్తా..**

2లో



**ఆళ్లగడ్డ నా జన్మభూమి అలాగే పుట్టి పెరిగిన గడ్డ ఆస్తులు పలుకుబడి ఉన్న గడ్డ.. అక్కడే రాజకీయాలు నేర్చుకున్నా.. అక్కడికి పోకుండా అడ్డుకునే సత్తా ఎవరికి లేదని నాడు అదిష్టానం పెద్దల కోరిక మేరకు రా.. కదలిరా .. సభకు వెళ్లలేదు ఎవరికి భయపడి కాదని ఎవి సుబ్బారెడ్డి అన్నారు.**

**నంద్యాల,జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:**
శుక్రవారం ఉదయం 11 గ ంటలకు నంద్యాల్లోని సిటీకేబుల్ కార్యాల యంలో అయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 9వ తేదిన ఆళ్లగడ్డలో జరిగిన బారీ బహిరంగ సభ పార్లమెంటు పరిదిలో ఉన్న అందరి నాయకులతో విజయ వంతము అయిందని చెప్పారు.సభకు తాను ఎవరికో భయపడి పోలేదనేది అవాస్తవము తెలుగు దేశం పార్టి పెద్దలు ప్రబాకరచౌదరి, కాల్వ శ్రీనివాసలు రాజశేఖరు లాంటి పెద్దలు పార్టి కోసం కాస్త ఓపిక పట్టాలని కోరడముతో ఆగి పోయాను. తాను ఎవరికి బెదింరింపులకు, భయపడి కాదని చెప్పారు. తాను సింహాలా బ్రతికాను ఎప్పుడు ఎవరికి తలవంచి బ్రతక లేదన్నారు. తాను తాటాకు చప్పుడులకు భయపడే వాడిని కాదన్నారు. తెలుగు దేశం పార్టిలో కోవర్టులున్నారని ఆమె అన్నది నేనే అన్నారు.అలాగే ఆళ్లగడ్డ సీటుపై చెవిలో చెప్పాడని చెప్పడము చాలా విడ్డూరమన్నారు.పార్టి ఆదేశిస్తే ఆళ్లగడ్డనుండి పోటీ చేస్తానని చెప్పారు. అలా కాక పోతే నా సత్తా ఏమిటో చూపిస్తానని చెప్పారు. తాను ఊకదండు బెదిరింపులకు భయ పడనని చెప్పారు. గతంలో జరిగిన యువగలము పాదయాత్ర లో జరిగిన సంఘటనలు గుర్తు చేశారు ఆళ్లగడ్డకు తాను పోతే ఆపే సత్తాఎవరిక లేదన్నారు. ఆళ్లగడ్డ సీటు అఖిలప్రియకు ఇస్తానని బాబు చెవిలో చెప్పాడని చెప్పదము చాలా

## పీటీఆర్ బ్రదర్ ప్రాజెక్ట్స్ నిర్వాహకులు డబ్బులు ఇవ్వలేదని సెల్ టవరెక్కి ఆందోళన చేసిన మేస్త్రీ

**- సమస్యను పరిష్కరిస్తామని సీఐ హామీతో దిగివచ్చిన బాధితుడు**

**బేతంచెర్ల,జనవరి12,ప్రభాతవార్త:**
మండలంలో జరుగుతున్న రహదారుల నిర్మాణ పనుల్లో బ్రిడ్జిలు నిర్మిస్తున్న తనకు ప్రధాన గుత్తేదారుడు డబ్బులు చెల్లించడంలేదని కె.సత్యనారాయణ అనే వ్యక్తి పట్టణంలోని ఆర్థిక మంత్రి బుగ్గన ఇంటి సమీపంలో ఉన్న సెల్ టవర్‌ను ఎక్కి డబ్బులు ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని దాదాపు మూడు గంటలపాటు శుక్రవారం ఆందోళన చేశాడు.విషయం తెలుసుకున్న సీఐ ప్రీయతమ్‌రెడ్డి సంఘటనా స్థలానికి చ చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఎట్టకేలకు బాధితుడు సెల్ టవర్ దిగివచ్చాడు.బాధితుడు తెలిపిన వివరాల మేరకు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కె.సత్యనారాయణ తన కుమారుడు కె.సతీష్‌లు ఉపాధి నిమిత్తం నంద్యాల జిల్లాకు వచ్చామని తెలిపారు.పీటీఆర్ బ్రదర్ ప్రాజెక్ట్స్ అనే కంపెనీలో తామిద్దరం రహదారుల బ్రిడ్జిల పనులను 2021 నవంబర్ నుండి 2023 జూలై 11 వరకు పనిచేశామన్నారు.బ్రిడ్జి శ్లాబులు, కాంక్రీట్లు, సెంట్రింగ్,రాడ్ బెండింగ్ పనులకు మేస్త్రీలుగా పనిచేయడంలో డోన్ నుంచి కొచ్చెర్వు వరకు వేసిన రహదారిలో ఐదు బ్రిడ్జిల పనులు,ఆర్ఎస్ రంగాపురం నుండి మద్దిలేటిస్వామి ఆలయానికి వెళ్లే రహదారిలో ఒక బ్రిడ్జి,బేతంచెర్ల నుండి కర్నూలుకు వెళ్లే...





• వివరాలు 2లో

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడండి

**: సుప్రీం మాజీ చీఫ్ జస్టీస్ ఎన్‌వి రమణ పిలుపు**

**కర్నూలు విద్య, జనవరి 12, ప్రభాతవార్త:**
రాష్ట్రోపాధ్యాయ సంఘం 75 వసంతాల వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం భారీ ధర్నా చౌక్ నుండి మున్సిపల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు 4 వేల మంది ఉపాధ్యాయులతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఎన్వి రమణ ప్రసంగిస్తు ఆరోగ్యం బాగలేకపోయినా వామపక్ష భావజాలం ఉన్న ఎస్టీయుపై అభిమానంలో ఈవజ్రోత్సవ సభకు వచ్చాను అన్నారు. దేశస్వాతంత్ర్య పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది అని అనాటి నుండి నేటి వరకు విద్యారంగసమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న ఎస్టీయును అభినందిస్తున్నా. ఒకప్పుడు బ్రతకలేని బడి పంతులు నుండి నేడు గౌరవప్రదమైన స్థితిలో ఉపాధ్యాయుడు ఉన్నాడంటే అందులో ఎస్టీయు ముఖ్యపాత్ర వహించింది. విద్యార్థులు తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ఉపాధ్యాయుల సమక్షంలోనే ఉంటారు. వారిపై మీ ప్రభావం ఎక్కువ. కాబట్టి మీకు కీలకమైన బాధ్యత ఉంది. ప్రాథమిక విద్య పటిష్టంగా ఉంటేనే ఆ దేశం అభివృద్ధి చెందుతుంది.




## తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే.. యువతకు భవిష్యత్తు



**కర్నూలు న్యూసిటి, జనవరి 12, ప్రభుతవార్త:**
వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. శుక్రవారం ఆయన మౌర్యాఇన్‌లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన రా..కదలిరా కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందన్నారు. పెరిగిపోయిన నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటు చార్జీలు, పన్నులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు చుస్తున్నామన్నారు. టిడిపి వస్తే ధరలు నియంత్రణలో ఉంటాయన్న భరోసా ప్రజలకు ఇస్తున్నామని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు.ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేయకుండా సొంత రాష్ట్రాల్లోనే పనిచేసుకునే పరిస్థితులు ఉంటాయన్నారు. యువత భవిష్యత్తుకు టిడిపి గ్యారంటీ ఇస్తుందన్నారు. కర్నూలులో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తీరాలంటే వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతోనే తాను రాజకీయాల్లో ఉన్నారని టీజీ భరత్ తెలిపారు.

## పార్టీలో చేరిన కొత్త నాయకులు.. పాత నాయకులు కలిసి పనిచేయాలి

**చాగలమర్రి,జనవరి12,ప్రభాతవార్త:**
పార్టీలో కొత్తగా చేరిన నాయకులు,పాత నాయకులు,కార్యకర్తలు పార్టీ కోసం కలిసిమెలిసి పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కోరారు.శుక్రవారం మండలంలోని తోడేళ్లపల్లె గ్రామంలో సుమారు 35 నుంచి 40 కుటుంబాల వరకు భూమా అఖిలప్రియ,ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ యువనాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రామ్‌ల సమక్షంలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన భూమా అఖిలప్రియకు,భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి,భార్గవ్‌రామ్‌లకు కొత్తగా పార్టీలో చేరిన నాయకులు,పాత తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు భజాభజీంత్రాలతో పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మాధవీలత,నాయకులు బుడిగి నరహరి, హరిచంద్ర, చెంచు రాజు,రాజు,పాముల రమణ, శ్రీనివాసులు,శివారెడ్డిలతో పాటు 30 కుటుంబాలను తెలుగుదేశం పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.తెలుగుదేశం పార్టీ పై భూమా కుటుంబం పై ఉన్న నమ్మకంతో పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడు గౌరవం ఉంటుందన్నారు. మనలో మనకు బేధాలు లేకుండా అందరు కలిసికట్టుగా పనిచేసి ఆళ్లగడ్డలో టీడీపీ జెండా అత్యధిక మెజార్టీతో ఎగురవేసి చంద్రబాబు నాయుడికి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఆళ్లగడ్డలో రా కదిలి రా తెలుగుదేశం పిలుస్తుంది రా సభను విజయవంతం చేసినందుకు తాలుకాలోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,భూమా అభిమానులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తాలుకాలో అభివృద్ధి చేసిందంటే అది ఒక భూమా కుటుంబమేనని తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రాష్ట్రాలు తాలుకా అంటే గర్వపడేలా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా,మాజీ ఎంపిపి బోయకుంట శ్రీకాంత్‌రెడ్డి,లాయర్ శివరామిరెడ్డి,మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొలిమి ఉసేన్‌వలి,కొలిమి షరీఫ్,టీడీపీ జిల్లా బీసీసెల్ స్పోక్‌పర్సన్ సల్ల నాగరాజుయాదవ్, గ్రామ నాయకులు శ్రీనివాసరెడ్డి,మోహన్,ఇండ్ల లక్ష్మిరెడ్డి, ఇండ్ల రమణారెడ్డి,గుత్తి నరసింహులు, రాంపల్లె లక్ష్మిరెడ్డి,పట్టణ కార్యదర్శి అనిఫ్, మౌలాలి, నాగేంద్ర కుమార్ యాదవ్, సంజీవరెడ్డి, రామసుబ్బయ్య,చిక్కంటి రామకృష్ణ, సుబ్రహ్మణ్యం,ప్రమోద్,జనార్ధన్‌రెడ్డి,కృష్ణారెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోడుమూరు వైసీపీలో భగ్గుమన్న విభేదాలు

- నాన్ లోకలైన ఆదిమూలపు సతీష్ ఎంపికపై అభ్యంతరం
- ఆందోళనకు దిగిన మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ వర్గీయులు
- అదే బాటలోనే ఆశావాహులు
- పునరాలోచించక పోతే .. ముకుమ్మడి రాజీనామాలు ...!



కోడుమూరు,జనవరి 12, ప్రభాతవార్త : రాష్ట్ర వైసీపీ అధిష్టానం విడుదల చేసిన మూడవ విడత జాబితాలో కోడుమూరు వైసీపీ సమన్వయకర్తగా ఎంపిక చేసిన ఆదిమూలపు సతీష్ ఎంపిక పట్ల కోడుమూరు నియోజకవర్గ వైసీపీ పార్టీలో విభేదాలు భగ్గుమన్నాయి. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ వర్గీయులు ఆందోళనకు దిగింది. అదే బాటలో మరి కొందరు ఆశావాహులు యాపదిన్నె మద్దిలేటి, సంధ్య విక్రమ్ కుమార్,సి.హెచ్ మద్దయ్య వర్గీయులంతా కూడా ఆదిమూలపు సతీష్ ఎంపికను తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన వారిని రాష్ట్ర వైసీపీ అధిష్టానం పట్టించుకోకుండా స్థానికేతరులకు టిక్కెట్ ఎంపిక సరికాదన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పునరాలోచించి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే టిక్కెట్ ఇవ్వాలని, స్థానికులకే అభ ్యర్థుల ఎంపిక చేయాలని కోరుతున్నారు. ప్రస్తుత రాజకీయ కురుక్షేత్రంలో ఏళ్ల తరబడి నుంచి పార్టీ జెండాలను మోసే వారితో నెలకొనే పోటీ ఎంతో కష్టతరంగా ఏర్పడే పరిస్థితుల్లో నేడు వైసీపీ పార్టీ నాన్‌లోకల్‌కు చెందిన ఆదిమూలపు సతీష్‌కు టిక్కెట్‌కు ఇస్తే ఎలా గెలుస్తారని వైసీపీ ఆశావాహుల వర్గీయులు మండిపడుతున్నారు. రాష్ట్ర వైసీపీ అధిష్టానం తక్షణమే పునరాలోచించాలని లేక పోతే తామంతా రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై వైసీపీ మొండివైఖరి ప్రదర్శిస్తే మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీక్రిష్ణను స్వతంత్ర అభ్యర్థిగా నిలబెట్టి ఎన్నికల బరిలో గెలిపించుకుంటామని మురళీక్రిష్ణ అనుచర గణం తేల్చి చెప్పారు.

దళిత సామాజిక వర్గాలను చిన్నచూపు చూస్తున్న వైసీపీ : రాష్ట్ర వైసీపీ అధిష్టానం కోడుమూరు అసెంబ్లీ ఎస్సీ రిజర్వు స్థానంకు వచ్చే ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికపై స్థానికులకు అవకాశం ఇవ్వకుండా స్థానికేతరులకు అవకాశం ఇవ్వడం ద్వారా కోడుమూరు నియోజకవర్గంలో ఉన్న దళిత సామాజిక వర్గాలను చిన్నచూపు చూసిందని కోడుమూరు ఎమ్మార్పీఎస్ నాయకులు సప్పోగు నాగేష్ ఆరోపించారు. నిన్న మొన్నటి వరకు జెండాలను మోసి అహర్నిషలు వైసీపీ బలోపేతం కోసం కృషి చేసిన వారిని పార్టీ గుర్తించక స్థానిక దళిత సామాజిక వర్గాలను అవమానపర్చిందన్నారు. ఇప్పటికే కోడుమూరు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, ఇలాంటి పరిస్థితుల్లో నాన్‌లోకల్ అభ్యర్థులకు టిక్కెట్ ఇస్తే వారు ఇక్కడి ప్రజలకు అందుబాటులో ఉండరన్నారు. అందుకే ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీల అధినేతలు అభ్యర్థుల ఎంపికను స్థానికులకే ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ విషయంపై ఏ పార్టీ వారైనా తమ సామాజిక వర్గం వ్యతిరేకిస్తుందన్నారు.

## కోవిడ్ పాటిజివ్ కేసులు నిర్ధారణ

కర్నూలు అర్బన్, జనవరి 12, ప్రభుతవార్త: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కోవిడ్ కేసులు గడిచిన 24 గంటల్లో 20 మందికి పరీక్షలు చేయగా 2 2 కోవిడ్ పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు డాక్టర్లు తెలిపారు. తగిన జాగ్రత్తలు పాటిస్తే కోవిడ్‌ను దూరం చేయవచ్చని డాక్టర్లు తెలిపారు. మాస్క్‌లు, శానిటైజర్లు వాడుతూ దూరం పాటించాలని తెలిపారు.

## పి కోటకొండలో బాలికపై అత్యాచారం

దేవనకొండ,జనవరి 12,ప్రభాతవార్త : మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో ఏడేళ్ల చిన్నారిపై అదే గ్రామానికి చెందిన చింతొక్క ముని రంగడు అనే యువకుడు బాలిక ఇంట్లో ఎవరు లేని సమయంలో అత్యాచారం చేయడంతో తీవ్ర రక్తస్రావం కావడంతో ఇది తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కోడుమూరు ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బిసిల గొంతు కోస్తున్న జగన్




నంద్యాల, విద్య జనవరి 12,ప్రభాతవార్త

రాష్ట్రంలోఉన్న బిసిల గొంతును జగన్‌మోహన్‌రెడ్డి కోస్తున్నాడని తెలుగు దేశం పార్టి బిసి నాయకులు ఎవిఅర్‌ప్రసాదు, జిల్లెల శ్రీరాములు రాష్ట్ర బిసి సెల్ అదికార ప్రతినిధి గోవిందనాయుడులు అన్నారు. శుక్రవారము నంద్యాల్లోని తెలుగు దేశం పార్టి కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి బిసిలకు ఎన్నో చేస్తున్నామని చెబుతునే వారిని అణదొక్కుతున్నాడని అరోపించారు.నాడు చంద్రబాబు మమ్ములను సొంత కాళ్లపై నిలబెట్టి సంక్షేమ పథకాలు అమలు చేస్తే నేడు జగన్‌రెడ్డి కాళ్లు విరిచి కట్టకట్టారు అని ఎద్దేవ వేశారు.రూ 75వేల కోట్లు బిసి సబ్‌ప్లాన్ నిదుల్ని దారి మల్లించిన బిసిల ద్రోహి జగన్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్‌టిఅర్ చంద్రన్న 34శాతము రిజర్వేషన్ అమలు చేస్తే జగన్‌రెడ్డి 24శాతమునకు తగ్గించారని చెప్పారు. 16800రాజ్యాంగబద్ద పదవులు దూరం చేశాడని అరోపించారు. టిడిపి హాయంలో కార్పొరేషన్‌లు ఫెడరేషన్‌ల ద్వారా 4లక్షలు మందికి రూ 3700కోట్లు రుణాలు ఇస్తే 56కార్పరేషన్‌లు పెట్టిన జగన్ రూపాయ ఖర్చు చేయలేదన్నారు. రాష్ట్రంలో 74మంది బిసిల హత్య 800మందిపై కేసులు నమోదు అయ్యాయని అరోపించారు. ఈకార్యక్రమంలో వాల్మీకీ సంఘం అద్యక్షలు బోయరామకృష్ణ, కాశన్న, వెంకటరమణ, శీలంరమణ కుర్నిసాలె సంఘం ప్రదాన కార్యదర్శిసుబ్రమణ్యం, పాల్గొనా న్నరు.

## మంచిచేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- వైయస్ఆర్ నగర్‌లో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు - ఎమ్మెల్యే శిల్పా




నంద్యాల క్రైం, జనవరి 12. ప్రభాతవార్త: నంద్యాల మున్సిపల్ పరిధిలోని అతిపెద్ద కాలనీ అయిన వైయస్ఆర్ 38వ వార్డులో శుక్రవారం కోటిరూపాయల వ్యయంతో నిర్మించిన సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వార్డు కౌన్సిలర్ సావిత్రమ్మతో కలిసి ప్రారంభించారు. వార్డుల్లో పనులను వేగవంతంగా పూర్తిచేస్తు నేటికి రూ.5 కోట్లవ్యయంతో అనేక అభివృద్ధి కార ్యక్రమాలు చేపట్టామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైయస్ఆర్ నగర్ దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉందని ఈప్రాంతంలో అత్యధికంగా నివశిసు ్తన్న పేదప్రజల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. నేడు రూ.97 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఈకాలనీలో ఇంకా పలు ప్రాంతాల్లో సిసి రోడ్లు, కల్వర్టుల నిర్మాణం అవసరం అయిందని వాటిని కూడ త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. ఇప్పటికే రూ.40 లక్షలతో టెండర్లు పిలువడం జరిగిందన్నారు. ప్రధానంగా బుడగజంగాల కాలనీలో పిల్లలు బడికి వెళ్లెందుకు ఇబ్బంది పడుతున్నారని తనదృష్టికి రావడం జరిగింది. సమస్యను పరిష్కరించేందుకు మండల విద్యాశాఖాధికారికి విషయం తెలిపామన్నారు. స్థానికంగా విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు 20 సెంట్ల స్థలంలో నూతన పాఠశాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. 2024 ఎని ్నకల్లో మంచిచేసిన పేదల ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, వార్డు ఇంచార్జీ రమణ, సీనియర్ నాయకులు నరసింహారావు, అన్వర్‌బాష, అంకాలయ్య, సోమశేఖర్, శివకృష్ణ, వెంకటస్వామిశెట్టి, తిరుపతయ్య, శేషయ్య, జాకీర్, రామకృష్ణారెడ్డి, ఖాదర్, డి నాని, సాయి రాం, శంకరయ్య, టైలర్ నాగేంద్ర, హోటల్ సలాం, మోతి మౌలాలి, దర్గయ్య, శిరసాల సుంకయ్య, బైలుపాటి రమణ, మోతి బయ్యన్న, శిరసాల వెంకటేష్ పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



బనగానపల్లెరూరల్,జనవరి12,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధి కొరకు ముంబాయి నగరానికి చెందిన కీ.శే.లు జె.హనుమంత జ్ఞాపకార్థం వారి సతీమణి జానకి బండారి మరియు కుటుంబ సభ్యులు తమ వంతుగా రూ.లక్ష నగదును శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.ఎల్.ఎన్.రామానుజన్‌కు అందజేశారు.ఈ మేరకు దాత కుటుంబ సభ్యులచేత ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలు,ప్రత్యేక పూజలను నిర్వహింపజేశారు.అనంతరం దాత కుటుంబ సభ్యులను ఆలయం తరుపున శాలువలతో తగు విధంగా సత్కరించారు.తదనంతరం ఆలయ అర్చకులు దాత కుటుంబ సభ్యులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందించడంతోపాటు ఆశీర్వచనాలు అందజేశారు.

## స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్‌ల ఏర్పాటుకు పరిశీలన

రాయలసీమ యూనివర్సిటీ భవనాలను ఎంపిక చేసిన కలెక్టర్, ఎస్పీ



కర్నూలు, జనవరి 12, ప్రభాతవార్త : సాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లలో భాగంగా రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ ల ఏర్పాటు కొరకు భవనాలను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఎస్పీ కృష్ణ కాంత్ పరిశీలించారు.శ ుక్రవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ సంబంధిత అధికారులతో కలిసి రాయలసీమ యూనివర్సిటీలోని సాంకేతిక శాస్త్ర కళాశాల బ్లాక్, లైఫ్ సైన్స్ బ్లాక్, అకాడమిక్ బ్లాక్ 4, ఓల్డ్ లైబ్రరీ, నూతన లైబ్రరీ తదితర భవనాలన్నీ కలియ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 8 నియోజకవర్గాలకు సంబంధించి రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్లు, కౌంటింగ్ హాల్ లు, రిసెప్షన్ సెంటర్ లకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమ యూనివర్సిటీలోని సాంకేతిక శాస్త్ర కళాశాల బ్లాక్, లైఫ్ సైన్స్ బ్లాక్, అకాడమిక్ బ్లాక్ 4, ఓల్డ్ లైబ్రరీ, నూతన లైబ్రరీ తదితర భవనాల పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తీసి వేయించాలని, లైటింగ్ కూడా బాగా ఉండే విధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.. ముఖ్యంగా 8 నియోజకవర్గాల వారీగా 8 రిసెప్షన్ సెంటర్లు వివిధ బ్లాక్ లలో ఏర్పాటు చేసినప్పుడు ఆయా నియోజకవర్గాల సిబ్బందికి గందరగోళం లేకుండా ఏ నియోజక వర్గానికి ఏ బ్లాక్, ఏ ఫ్లోర్ కేటాయించారని సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ హాల్ కి 2 ద్వారాలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అలాగే సెక్యూరిటీ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి కూడా కలెక్టర్,ఎస్పీ పరిశీలించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ మధుసూధన రావు, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని ఆశయాలు కొనసాగిద్దాం



నంద్యాల విద్య, జనవరి 12, ప్రభాతవార్త: స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిద్దామని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.జి.రవికృష్ణ పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా నంద్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పీవీ.సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా.రవికృష్ణ, డా.సహదేవుడులు మాట్లాడుతూ స్వామి వివేకానందుడి స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, క్రమశిక్షణతో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బధిర టెన్నిస్ టోర్నమెంట్‌లో పతకాలు సాధించిన టెన్నిస్ క్రీడాకారుడు సాయిచందన్‌కు లయన్స్‌క్లబ్ జాతీయ యువజన దినోత్సవ పురస్కారం అందజేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు సోమేశుల నాగరాజు, మామిళ్ల నాగరాజు, చంద్రమోహన్, భవిరిశెట్టి శ్రీకాంత్, రమణయ్య, నిజాముద్దీన్, మేడా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ముగ్గురు, ఒక మైనర్ బాలుడు అరెస్టు

-సెల్‌ఫోన్లు, టాటా సుమో స్వాధీనం



ఆళ్లగడ్డ, జనవరి 12, ప్రభుతవార్త: చోరీ కేసులో మగ్గురు, ఒక మైనర్ బాలున్ని అరెస్టుచేసి వారి వద్ద నుండి సెల్‌ఫోన్లు, టాటా సుమో స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపడం జరిగిందని ఆళ్లగడ్డ డిఎస్పీ వెంకటరామయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రుద్రవరంకు చెందిన గోస నాగేంద్రుడు 1998లో మహాబూబ్‌నగర్ జిల్లా బీచుపల్లి 10వ బెటాలియన్ కానిస్టేబుల్‌గా పనిచేసి ఉద్యోగం నుండి సస్పెండ్ అయ్యాడన్నారు. అతడు చేడు వ్యసనాలకు బానిసై డబ్బులు సంపాదించాలని అనే దురుద్దేశ్యంతో డబ్బున్నవారిని ఎన్నుకొని బెదిరించి కిడ్నాప్‌చేసి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయాలని పథకం వేశారన్నారు. ఇండ్ల రాముడు, అడ్డాకుల రాంబాబు, నరసింహా, తిరుపతయ్య, వెంకటయ్య ఒక బాలునితో గ్యాంగ్‌గా తయారై దొంగతనాలు చేసి డబ్బుల కోసం కిడ ్నాప్‌లు చేస్తు విఫలమయ్యారన్నారు. ఈనెల 4వ తేదిన అహోబిలంలో ఏపీ 27టివి0823 నంబరు గల టాటా సుమో దొంగలించినట్లు ఆళ్లగడ్డ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిందన్నారు. సిఐ హనుమంతు నాయక్ అధ్వర్యంలో ఎస్ఐ నరసింహులు, సిబ్బంది ఖచ్చితమైన సమాచారంతో శుక్రవారం పెద్ద కందుకూరు మెట్టవద్ద నలుగురు ముద్దాయిలను అరెస్టుచేసి సెల్‌ఫోన్లు, టాటా సుమోను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వారిని విచారించగా పలుచోట్ల కిడ్నాప్‌లకు పాల్పడినట్లు విఫలమయినట్లు తేలిందన్నారు. డబ్బుల వసూళ్ళకు పాల్పడుతున్న కిడ్నాప్ గ్యాంగ్‌ను చేధించి అరెస్టుచేసిన ఎస్ఐ నరసింహులు సిబ్బంది, ఎఎస్ఐ సురేష్‌రెడ్డి, కానిస్టేబుల్ నాగరాజు, రాధకృష్ణ, వెంకటేశ్వర్లు, హోంగార్డు ప్రతాప్, భాస్కర్‌లను జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అభినందించారని తెలిపారు.

## యువత స్వామివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి



బనగానపల్లె, జనవరి12,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో స్వామివివేకానంద జయంతిని బనగానపల్లె నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా స్వామివివేకానంద చిత్రపటానికి బివి సుబ్బారెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత స్వామివివేకానందను ఆదర్శంగా తీసుకుని ముందు సాగాలని ఆయన సూచించారు.స్వామివివేకానంద నడిచిన మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.వివేకానంద జయంతిని జాతీయ యువజనోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు.విశ్వమానవళిని ఆధ్యాత్మికత,మానవీయ విలువల పై వివేకానందుని ప్రసంగాలు ఉంటాయని ఆయన గుర్తు చేశారు.అలాగే కోవెలకుంట్ల,సంజామల మండలాలకు చెందిన వారు బీజేపీలో చేరడం జరిగిందని ఆయన తెలిపారు. బీజేపీలో చేరిన వారిలో ఓబులేసు,పాములేటి,ఎం.నాగరాజు, సుబ్బరాయుడు,నరసింహుడు,ఎం.రవి,నారాయణ,పెద్దరంగడు,గ ంగ్రప్ప,తిరుపాల్,సురేష్,రంగస్వామి,గురుమూర్తి,గోపాల్,సునీల్, మహేష్,శ్రీరాములు తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ శివకృష్ణయాదవ్,మైనార్టీ జిల్లా మోర్చా అధ్యక్షులు జావీద్,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వై.బాలవెంకటేశ్వర్లు,మండల ఉపాధ్యక్షులు కె.సుబ్బారెడ్డి,మండల అధ్యక్షులు యాదగిరి,సంజామల మండల అధ్యక్షులు చిన్నయ్య యాదవ్, కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు రామసుబ్బయ్య,బనగానపల్లె మండల కార్యదర్శి శ్రీరాములు,బనగానపల్లె పట్టణ ఉపాధ్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఆర్.మహేష్,అవుకు మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్,సోషల్ మీడియా వెంకటరమణ,బీజేపీ కార్యకర్తలు,నాయకులు,సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పండుగ కానుకలు రద్దు చేయడం దుర్మార్గం

:- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ

ఆదోని రూరల్,జనవరి 12,ప్రభాతవార్త : సంక్రాంతి,క్రిస్మస్,రంజాన్ పండుగల కానుకలను రద్దు చేయడం దుర్మార్గమని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం మండగిరి గ్రామ పంచాయతీ నందు రాజీవ్‌గాంధీ నగర్‌లో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014నుండి 2019వరకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రంజాన్, సంక్రాంతి,క్రిస్మస్ పండుగల సందర్భంగా నిత్యావసర సరుకులతో కూడిన కానుకలు అందచేసేవారని గుర్తుచేశారు. జగన్ సిఎం అయ్యాక వాటిని రద్దు చేసి నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెంచేశారన్నారు. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాల్లో పండుగ సంతోషం లేకుండాపోయిందన్నారు. రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా వైసిపికి బుద్ధిచెప్పేందుకు సిద్ధమవ్వాలన్నారు. అనంతరం సూపర్‌సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను అందించి వాటిగురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి మురళీ,గోపాల్,బాబురావు,లక్ష్మీకాంత్‌రెడ్డి,రామయ్య, రవికుమార్,నాగేంద్ర,పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు అల్తాఫ్,షేక్ జిలాన్,భరత్,వీరేష్,స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడి మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే



బనగానపల్లె, జనవరి12,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని క్రిష్ణగిరి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నీలి శివశంకర్(54) గుండెపోటుతో మృతి చెందారు.శివశంకర్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నీలి శివశంకర్ మృతి చెందడం బాధాకరమన్నారు.మృతుడు శివశంకర్ కాటసాని కుటుంబానికి ఎప్పటి నుంచి నమ్మకంగా ఉండేవారని అతని మృతి క్రిష్ణగిరి గ్రామ వైసీపీ పార్టీకి తీరనిలోటన్నారు.శివశంకర్ కుటుంబానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని చెప్పారు.కాటసాని వెంట వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,జిల్లెల్ల శివశంకర్‌రెడ్డి,6వ వార్డుమెంబర్ కుమ్మరి సురేష్,వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.


## భవిష్యత్తులో వైకాపా ఓటమిని గ్రహించే పార్టీని వీడుతున్న ఎమ్మెల్యేలు,ఎంపిలు



ఆదోని,జనవరి 12,ప్రభాతవార్త : భవిష్యత్తులో వైకాపా ఓటమిని గ్రహించే సిట్టింగ్ ఎమ్మెల్యేలు,ఎంపిలు పార్టీని వీడుతున్నారని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు గడ్డా ఫకృద్దీన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఫరీద్ సాహెబ్ ఏరియా నందు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా పార్టీలో రాజీనామాల పర్వం కొనసాగుతోందని భవిష్యత్తులో వైకాపా పార్టీ అధికారంలోకి రాదనే వాస్తవాన్ని గ్రహించి పార్టీని వీడుతున్నారన్నారు. అధికార పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అధికారంలోకి వచ్చాక తూట్లు పొడిచారని వైకాపా పార్టీ అనుసరించిన విధానాలు,నిత్యావసర సరుకుల ధరలు,కరెంటు,బస్సు చార్జీలు,ఇంటి పన్ను,వివిధ పన్నుల పెంపుదల,చెత్తపై పన్ను వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీలపై జరుగుతున్న దాడులకు,కార్పొరేషన్ నిధుల నిర్వీర్యం,విద్యా,యువత వ్యతిరేక విధానాలు,మూడు రాజధానుల పేరుతో క్యాపిటల్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దిన విషయం,అటకెక్కించిన పోలవరం,నీటి ప్రాజెక్టులు,ప్రత్యేక హోదాపై నోరు మెదపని అంశంపై ప్రజా వ్యతిరేకత గూడు కట్టుకుందని గ్రహించిన వైకాపా నేతలు పార్టీ ఓడిపోతుందని గ్రహించి పార్టీ వీడుతున్నారన్నారు.

## యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

- బీజేపీ అసెంబ్లీ కన్వీనరు అభిరుచి మధు



నంద్యాల విద్య, జనవరి 12, ప్రభాతవార్త: స్వామి వివేకానంద స్వామి అడుగుజాడల్లో యువత నడవాలని ఆయన స్ఫూర్తితో దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నంద్యాల బీజేపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ యువత క్రమశిక్షణతో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల గంగాధర్, పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వాతి, బీజేపీ నాయకులు గురుబ్రహ్మం పాల్గొన్నారు.

## ఎస్పీకార్యాలయంలో పోలీస్ సంక్షేమ దివాస్




నంద్యాల క్రైం, జనవరి 12, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కేవి రాజేంద్రనాథ్‌రెడ్డి అదేశాలపై శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్‌డే నిర్వహించామని ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్, ఎఆర్ సిబ్బంది, హోంగార్డులు, వారి సమస్యలను గురించి జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. వినతులు స్వీకరించిన ఆయన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. విధినిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తు పోలీస్ వేల్ఫేర్‌డే కార్య క్రమం ద్వారా సమస్యలకు సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో ఎస్బీ సిఐ సూర్యమౌలి, వినతుదారులున్నారు.

## అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదు



ఆదోనిలీగల్, జనవరి12, ప్రభాతవార్త; రైల్వే ప్రయాణికుల భద్రత కేంద్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, రైలే ్వలో అసాంఘిక కార్య కలాపాలు నిర్వహిస్తే సహించేది లేదని, చట్టరీత్యా చర్యలు తప్పవని ఆదోని రైలే ్వ ఆర్‌పీఎఫ్ ఎస్ఐ లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దొంగతనం, డ్రగ్స్, చైన్‌స్నాచింగ్, పిక్ ప్యాకెట్, మొబైల్ లాంటి నేరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉంచామన్నారు. రాత్రివేళల్లో రైలే ్వ ప్రయాణికుల క్షేమం, ఆర్‌పీఎఫ్ గస్తీ (పెట్రోలింగ్) నిర్వహిస్తున్నామన్నారు. మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామన్నరు. రైలే ్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైలే ్వ భద్రత అందరి బాధ్యత అన్నారు. ప్రయాణికుల సంక్షేమం కోసం రైలే ్వ ఆర్‌పీఎఫ్ తగు చర్యలు తీసుకుంటుందన్నారు.

## సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎల్‌డిఓ

:-బూదూరు ఉద్యోగులకు మందలింపు

:-ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశం



నాగలాపురం(మంత్రాలయం), జనవరి 12,ప్రభాతవార్త:మండల పరిధిలోని సూగూరు,చిలకలడోణ,బూదూరు,మాధవరం తదితర గ్రామాల్లో ఉన్న సచివాలయాలను డిఎల్‌డిఓ నాగేశ్వర్‌రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సచివాలయ ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు.సచివాలయ ఉద్యోగులు సమయానికి విధులకు వస్తున్నారా లేదాఅంటూ వివరాలు తెలుసుకున్నారు.అయితే డిఎల్‌డిఓ వెళ్ళిన సమయానికి బూదూరు సచివాలయానికి తాళాలువేసి ఉండడంతో డిఎల్‌డిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు.సచివాలయ తాళాలు కూడా తీయకుండా ఉంచడంతో సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్య తీరును స్వయంగా తెలుసుకున్నారు.సచివాలయ ఉద్యోగులు సకాలంలో విధలకు రాకపోతే ప్రజలకు ఎలా సేవచేస్తారంటూ ప్రశ్నించారు.విధులకు సకాలంలో హాజరు కాకపోవడంతో సంజాయిషీ ఇవ్వాలని ఉద్యోగులను కోరారు.అనంతరం మిగిలిన సచివాలయాలను తనిఖీచేసి ఉద్యోగుల తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.బూదూరు సచివాలయ ఉద్యోగులను మాత్రం మందలించారు.మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవచేయాలని ఉద్యోగులను కోరారు.

## శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

శ్రీశైలంప్రాజెక్టు,జనవరి12,ప్రభాతవార్త : లోక కలా ్యణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.